“కరుణ చూపే వారిపై, అనంత కరుణాప్రదాత (అర్రహ్మాన్) కరుణ చూపుతాడు; కనుక భూమిపై ఉన్నవారిపై కరుణ చూపండి, ఆకాశంలో ఉన్నవాడు మీపై కరుణ చూపుతాడు.”

అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: “కరుణ చూపే వారిపై, అనంత కరుణాప్రదాత (అర్రహ్మాన్) కరుణ చూపుతాడు; కనుక భూమిపై ఉన్నవారిపై కరుణ చూపండి, ఆకాశంలో ఉన్నవాడు మీపై కరుణ చూపుతాడు.”
[ప్రామాణికమైన హదీథు] [అబూదావూద్, అత్తిర్మిదీ మరియు అహ్మద్ నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరిస్తున్నారు – ఎవరైతే ఇతరులపై కరుణ చూపుతారో, వారిని అనంత కరుణాప్రదాత, ప్రతిదాన్నిఆవరించి ఉన్న తన కరుణతో కరుణిస్తాడు – అది ఒక పరిపూర్ణ ప్రతిఫలం. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భూమిపై ఉన్న ప్రతి ఒక్కరిపై కరుణ చూపమని ఆదేశిస్తున్నారు – మనుషులు, పశువులు, పక్షులు మరియు సృష్ఠిలోని ప్రతి జాతి సృష్ఠితాలు అన్నింటిపైనా. దానికి ప్రతిఫలం – ఆకాశాలపై ఉన్న అల్లాహ్ మీపై కరుణ చూపుతాడు.

http://www.sunnah.global/hadeeth/te/show/8289